RNI NO: APTEL/2013/50066




ప్రపంచ వ్యాప్తంగా సుమారు రెండు లక్షల మంది ఈ-మెయిల్ చందాదారులు కలిగిన ఏకైక పత్రిక www.punnami.in

స్థాపితం : 2008

# పున్నమి

తెలుగు దిన పత్రిక




NELLORE I AMARAVATHI I TIRUPATI I KURNOOL I ANANTHAPURAM I TADEPALLIGUDEM I VISHAKAPATNAM I KADAPA I HYDERABAD I KARIMNAGAR I NIZAMABAD I NALGONDA I MAHBUBNAGAR I KHAMMAM I

నెల్లూరు సంపుటి : 13 సంచిక : 186 ఎడిటర్ : సర్వేపల్లి కోటేశ్వరరావు 14-02-2026, శనివారం పేజీలు: : 8 వెల : రూ.1-00

## సాగరమాల ద్వారా మత్స్యకారులకు న్యాయం: మంత్రి అచ్చెన్నాయుడు



అమరావతి, ఫిబ్రవరి 13( పున్నమి ప్రతినిధి) : ఏపీ అసెంబ్లీ సమావేశాల్లో మూడోరోజు ప్రశ్నోత్తరాల కార్యక్రమం కొనసాగుతోంది. పెందుర్తి నియోజకవర్గంలో మినీ జెట్టి నిర్మాణంపై పంచకర్ల రమేశ్ బాబు ప్రశ్నించారు. ఆయన అడిగిన ప్రశ్నకు ఏపీ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సమాధానం ఇచ్చారు. జువలదిన్నె, మచిలీపట్నం వంటి ఫిషింగ్ హర్బర్‌ల నిర్మాణాలు తుది దశలో ఉన్నాయని వివరించారు. పనులు లేని సమయంలో రూ.10 వేల నుంచి రూ.20 వేలకు పెంచి పని కల్పించామన్నారు. విశాఖపట్నం హర్బర్ చాలా దారణంగా తయారైందని అన్నారు. విశాఖపట్నం పోర్టు అథారిటీ ఆధ్వర్యంలో అధునాతన పనులు చేస్తున్నామని చెప్పుకొచ్చారు. సాగరమాల కార్యక్రమం ద్వారా మత్స్యకారులను న్యాయం చేస్తామన్నారు. కాకినాడ ఫిషింగ్ హర్బర్‌ను మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు. ముత్యాలమ్మపాలెం జెట్టి నిర్మాణానికి సరైనదని ప్రభుత్వం రిపోర్టు కూడా ఇచ్చిందని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

అలాగే.. పెన్షన్లకు సంబంధించి అసెంబ్లీలో ప్రశ్నోత్తరాలు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా.. ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సుమట్ల ధర్మరాజు పలు ప్రశ్నలు సంధించారు. 2024 తర్వాత పలువురికి వితంతు పెన్షన్లు రావడం లేదని ప్రశ్నించారు. ధర్మరాజు అడిగిన ప్రశ్నకు ఏపీ మంత్రి కొండపల్లి శ్రీనివాన్(వీఱఅఆర్ వతీ ఖశీఅఝఝఝశ్రీశ్రీఱ రాతీఱఅఱఝం) జవాబిచ్చారు. త్వరలోనే వితంతు పెన్షన్‌లు ఇవ్వడంపై ప్రత్యేక దృష్టి సారిస్తామని చెప్పుకొచ్చారు. ఇప్పటికే ఈ పెన్షన్లకు సంబంధించి సీఎం చంద్రబాబుతో చర్చించామని, త్వరలో నిర్ణయం తీసుకుంటామని మంత్రి శ్రీనివాస్ పేర్కొన్నారు.

## శ్రీవారికి భక్తుడిగా మారిన నారాయణ

తిరుపతి,, ఫిబ్రవరి 13( పున్నమి ప్రతినిధి)

దశాబ్దాల కాలంగా మార్క్సిస్ట్ సిద్ధాంతాలను, నాస్తికవాదాన్ని నమ్ముతూ, మతం ఒక మత్తుమందు అన్న కార్ల్ మార్క్స్ మాటలను తు.చ తప్పకుండా పాటించిన సీపీఐ అగ్రనేత డాక్టర్ కె. నారాయణలో అనూహ్య మార్పు కనిపిస్తోంది. కలియుగ దైవం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామిని ఆయన దర్శించుకోవడం ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఎప్పుడూ హేతువాద దృక్పథంతో దేవుడి ఉనికిని ప్రశ్నించే ఒక కరుడుగట్టిన కమ్యూనిస్టు నేత, స్వయంగా ఆలయంలోకి వెళ్లి స్వామివారిని దర్శించుకోవడం వెనుక ఉన్న అంతర్యమేమిటనే చర్చ మొదలైందిగతంలో అనేకసార్లు నారాయణ తన కుటుంబ సభ్యులతో కలిసి తిరుమలకు వచ్చినప్పటికీ, వారు దర్శనం చేసుకునే సమయంలో ఆయన ఆలయం వెలుపలే వేచి ఉండేవారు. కానీ, ఈసారి అందుకు భిన్నంగా ఆయన భక్తితో స్వామివారిని దర్శించుకోవడమే కాకుండా, తిరుమల లడ్డూ వివాదంపై కూడా సానుకూలంగా స్పందించారు. లడ్డూ కల్తీ జరిగిందన్నది నిజమని, అయితే దీనిపై కేవలం రాజకీయ ప్రచారం చేయడం కంటే కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన అభిప్రాయపడ్డారు. వయసు మళ్లిన తరుణంలో ఆయన ఆలోచనా దృక్పథంలో మార్పు వచ్చిందా లేక ఆధ్యాత్మికత పట్ల సానుకూలత పెరిగిందా అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. నారాయణ ఆధ్యాత్మిక బాట పట్టడంపై బిజెపి జాతీయ కౌన్సిల్ సభ్యులు యస్. విష్ణువర్ధన్ రెడ్డి సోషల్ మీడియా వేదికగా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. దశాబ్దాల పాటు దేవుడు లేడు అని నమ్మిన సిద్ధాంతం నుంచి, వయసు మళ్లిన తర్వాత అంతా ఆ దేవుడే చూసుకుంటాడు అనే ఆధ్యాత్మిక బాటలోకి రావడం ఒక గొప్ప జ్ఞానోదయం అని ఆయన పేర్కొన్నారు. మార్క్సిస్ట్ గ్రంథాలు చదివినా దొరకని ప్రశాంతత, వేంకటేశ్వరుడి పాదాల చెంత దొరుకుతుందని నారాయణ గ్రహించడం శుభపరిణామమని ఆయన కొనియాడారు. విష్ణువర్ధన్ రెడ్డి తన విశ్లేషణలో నాస్తికత్వం అనేది కేవలం యవ్వనపు ఆవేశం మాత్రమేనని, వయసు పెరిగే కొద్దీ ఆ పరమాత్ముని ఉనికిని కాదనలేమని ఈ దర్శనం నిరూపిస్తోంది. ఇది కేవలం రాజకీయ మలుపు కాదు, ఆత్మ కనుగొన్న సత్యం అని అభివర్ణించారు. గతంలో గద్దర్, శ్రీశ్రీ, రాహుల్ సాంకృత్యాయన్ వంటి విప్లవ దిగ్గజాలు కూడా చివరి దశలో ఆధ్యాత్మిక లేదా సత్యం వైపు పయనించారని ఆయన గుర్తు చేశారు.

## కేజీబీవీని సందర్శించిన ఉన్నతాధికారులు

విజయవాడ,, ఫిబ్రవరి 13( పున్నమి ప్రతినిధి)

ఏపీలో మరో గవర్నమెంట్ హాస్టల్‌లో విద్యార్థులను ఎలుకలు కరిచిన ఘటన కలకలం రేపుతోంది. ఎన్టీఆర్ జిల్లా ఎ.కొండూరు మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం (కేజీబీవీ)లో ఈ ఘటన చోటుచేసుకుంది. బుధవారం (ఫిబ్రవరి 11న) రాత్రి డార్మెటరీలో విద్యార్థినులు నిద్రిస్తుండగా ఉండగా, కిటికీల ద్వారా లోపలికి వచ్చిన ఎలుకలు వారిపై దాడి చేశాయి. ఏడో తరగతి చదువుతున్న కావూరి కళావతి, మల్లాది శ్యామల, చిమటా లక్ష్మీప్రసన్న, వి స్నేహ, ఎం. రజిని సహా మొత్తం 12 మంది బాలికలను ఎలుకలు కరిచాయి. ఈ విషయాన్ని బయటకు రానివ్వకుండా అధికారులు తొలుత గోప్యంగా ఉంచడానికి చూశారు. అయితే, గురువారం ఉదయం ఎలుకలు కరిచిన బాధిత బాలికలను చికిత్స నిమిత్తం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించడంతో విషయం బయటపడింది. సమాచారం తెలుసుకున్న ఎమ్మార్వో ఎన్. అరవింద్, ఎంపీడీవో బి. శ్రీనివాసరావు, జీసీడీవో విశ్వభారతి వెంటనే కస్తూర్బా గాంధీ స్కూల్ , హాస్టల్ సందర్శించి పరిస్థితిని సమీక్షించారు. విద్యార్థినుల నుంచి స్టేట్మెంట్ తీసుకోవడంతో పాటు వారికి మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకున్నారుహాస్టల్లో నిద్రిస్తున్న విద్యార్థులను ఎలుకలు కరవడం కేజీబీవీలో వసతుల లేకపోవడాన్ని, సిబ్బంది నిర్లక్ష్యాన్ని చూపుతోందని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. హాస్టల్ డార్మెటరీ కిటికీలు సరిగా లేకపోవడం వల్లే ఎలుకలు లోపలికి వచ్చాయని విద్యార్థినులు చెబుతున్నారు. అత్యవసర సమయాల్లో విద్యార్థులకు చికిత్స అందించాల్సిన ఏఎన్ఎం పోస్టు గత ఏడాది నుంచి ఇక్కడ ఖాళీగా ఉంది. అంటే అకస్మాత్తుగా విద్యార్థులు ఏమైనా అస్వస్థతకు గురైనా వారికి త్వరగా చికిత్స అందించే అవకాశం కూడా లేదని విద్యార్థినుల తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత ఏడాది సైతం డార్మెటరీలోకి ఇదే విధంగా ఎలుకలు వచ్చిన విషయాన్ని వారు గుర్తు చేశారు. ఈ ఘటనపై ఏపీ వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ స్పందించారు. బాలికలకు చికిత్స అందిస్తున్న డాక్టర్లతో మాట్లాడి చికిత్స వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థినులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆయన ఆదేశించారు. ప్రభుత్వ హాస్టల్‌లో ఇలాంటి ఘటనలు రిపీట్ కాకుండా చర్యలు చేపట్టాలన్నారు.

## శివరాత్రి కోసం ఈషా భారీ ఏర్పాట్లు

## యోగేశ్వర లింగ మహా అభిషేకం

తిరువనంతపురం, ఫిబ్రవరి 13( పున్నమి ప్రతినిధి)

15వ రోజూ రాత్రి ఈ వేడకలు ఘనంగా జరగనున్నాయి రాత్రంతా జరిగే వేడుకలు భక్తి, సంగీతం, ధ్యానం కలిసి భక్తులకు అద్భుతమైన అనుభవాన్ని అందిస్తాయి. ప్రపంచవ్యాప్తంగా 140 మిలియన్లకు పైగా ప్రేక్షకులు 100కి పైగా టీవీ ఛానెళ్లు, డిజిటల్ స్ట్రీమ్‌ల ద్వారా 23 భారతీయ, విదేశీ భాషల్లో ఈ వేడుకలకు సంబంధించిన లైవ్ స్ట్రిమింగ్ జరగనుంది. ఈ వేడుకలు ధ్యానలింగంలో పంచభూత క్రియతో ప్రారంభం కానున్నాయి. భూమి, నీరు, అగ్ని, వాయువు, ఆకాశం అనే ఐదు మూలకాలను గౌరవించే శక్తివంతమైన శుద్ధీకరణ ఆచారం ఇది. ఆ తర్వాత లింగ భైరవి మహా యాత్ర, దివ్య స్త్రీ శక్తిని జరుపుకునే గొప్ప ఊరేగింపు జరుగుతుంది. అంతేకాదు ఆరోజు రాత్రంతా వివిధ సంగీత ప్రదర్శనలు జరుగుతాయి. మహాశివరాత్రికి ముందు ఈషా యొక్క ఉత్సాహవంతమైన భారతీయ శాస్త్రీయ సంగీతం, నృత్య ఉత్సవం ఘనంగా జరుగు జరుగుతుంది.




అమరావతి, ఫిబ్రవరి 13( పున్నమి ప్రతినిధి): ఏపీ అసెంబ్లీలో వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై(గా జీుస్త్రుఖఅ వీశీష్ట్రుఖఅ =వఎఎఎ) మాజీ మంత్రి, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి (రాశీఎఱతీవఎఎఎ జష్ట్రుఖఅతీఖఎశీష్ట్రుఖఅ =వఎఎఎ) సంచలన వ్యాఖ్యలు చేశారు. జగన్ రెడ్డిని 'మర్చంట్ ఆఫ్ డెత్' అంటూ అభివర్ణించారు. జగన్ మోహన్ రెడ్డికి విధ్వంసం, రాజకీయాలంటే ఇష్టమని ఎద్దేవా చేశారు. డిక్కీలో శవాన్ని వేసుకుని వచ్చిన తన ఎమ్మెల్సీ భుజాన్నే తట్టి జగన్ అభినందిస్తారని దెప్పిపొడిచారు.

తన ర్యాలీలోనే కార్యకర్తలు చనిపోతే కనీసం పరామర్శకు పోరని సోమిరెడ్డి విమర్శించారు. బూతులు తిట్టిన వారిని పరామర్శిస్తారని, ర్యాలీలు చేపడతారని.. ఆ ర్యాలీల్లో ఒకరో ఇద్దరినో చనిపోయేలా చేస్తారని.. అందుకే జగన్‌ను 'మర్చంట్ ఆఫ్ డెత్' అని అంటానని చెప్పారు. శవరాజకీయాలు చేసేందుకే జగన్ రాజకీయ పార్టీని స్థాపించారని విమర్శించారు. ప్రత్యర్థి పార్టీలకు చెందిన నేతల తల్లులను, తండ్రులను దూషించిన నేతలను ఆయన కనీసం కట్టడి చేయలేకపోయారని ఫైర్ అయ్యారు. తల్లిదండ్రులను దూషించిన వారిని శిక్షించేలా ప్రత్యేక చట్టం తీసుకురావాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు.




## లోకేశ్, బుచ్చయ్య చౌదరి సరదా ముచ్చట.. ఏపీ అసెంబ్లీలో నవ్వుల వాతావరణం.!

అమరావతి, ఫిబ్రవరి 13( పున్నమి ప్రతినిధి) ఏపీ అసెంబ్లీ సమావేశాలు మూడోరోజు ప్రారంభమయ్యాయి. శుక్రవారం సభలో ప్రశ్నోత్తరాలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా తెలుగుదేశం రాజమహేంద్రవరం రూరల్ సీనియర్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరిని ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ ఆప్యాయంగా చమత్కరించారు. బుచ్చయ్య తాత అంటూ ఆప్యాయంగా పలకరించారు. లాబీల్లో బుచ్చయ్య ను ఆలింగనం చేసుకొని సరదాగా కబుర్లు చెప్పుకున్నారు.

పక్కనే ఉన్న మీడియా ప్రతినిధులకు చూపించి ఆయన కళ్లజోడు గోల్డ్, వాచ్ గోల్డ్, రింగ్ గోల్డ్, ఫోన్ గోల్డ్, పెన్ గోల్డ్ అంటూ ఛలోక్తులు విసిరారు. మనిషి కూడా గోల్డ్ అంటూ కితాబిచ్చారు. కానీ ఆయన వేసుకున్న షర్ట్ మాత్రం పూర్తి స్టైలిష్ షర్ట్ అని చమత్కరించారు. ఈలోపు వెనుక నుంచి మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పందిస్తూ.. ' రాజకీయాల్లో బుచ్చయ్య గారు ఓల్డ్' అంటూ చమత్కరించారు. దీంతో లోకేశ్ పక్కనే ఉన్న ఎమ్మెల్యేలు, ఎమట?ల్సీల ముఖాల్లో నవ్వులు విరబూశాయి. ఈ క్రమంలో లాబీల్లో కాసేపు సందడి వాతావరణం నెలకొంది.

## తిరుపతిలో ఘోర రోడ్డు ప్రమాదం

తిరుపతి,, ఫిబ్రవరి 13( పున్నమి ప్రతినిధి)

ఏపీలోని చిత్తూరులో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఇరువారం చెక్ పోస్ట్ వద్ద కంటైనర్ అదుపు తప్పి.. కారుపై పడింది. ఈ ఘటనలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ మృతి చెందాడు. యాదమరి నుంచి చిత్తూరు కు బైక్ పై వస్తున్న యువకుడు నేషనల్ హైవేని క్రాస్ చేసే ప్రయత్నం చేశాడు. ఈ క్రమంలోనే.. చెన్నై నుంచి బెంగళూరు వెళ్తున్న కంటైనర్ డ్రైవర్ రోడ్డుకు అడ్డుగా వచ్చిన బైక్ ను తప్పించబోయే ప్రయత్నం చేశాడు. దీంతో కంటైనర్ కాస్త అదుపు తప్పి కారుపై బోల్తా పడింది. ఈ ప్రమాదంలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ దుర్మరణం చెందాడు..సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ అనుదీపక్ బెంగళూరు నుంచి గుడిపాల మండలం 190 రామాపురం సొంత గ్రామానికి కారులో వస్తుండగా.. కంటైనర్ దానిపై పడిపోయింది. దీంతో కారును డ్రైవ్ చేస్తున్న అనుదీపక్ ప్రమాదానికి గురై అక్కడికక్కడే మరణించాడు. బెంగళూరులోని విప్రో కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా పనిచేస్తున్న అనుదీపక్ గ్రామానికి వస్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. కారుపై కంటైనర్ పడడంతో కారు నుజ్జునుజ్జయింది. కాగా ప్రమాదానికి గురైన సమయంలో కారులో అనుదీపక్ ఒక్కడే ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఘటన స్థలానికి చేరుకున్న చిత్తూరు ట్రాఫిక్ సీఐ నిత్య బాబు, చిత్తూరు టూ టౌన్ సీఐ నెట్టికంటయ్య కారులో చిక్కుకుపోయిన అను దీపక్ డెడ్ బాడీని బయటకు తీశారు. క్రేన్, జెసిబి సాయంతో కంటైనర్ ను తొలగించి బయటకు తీశారు. ఈ ఘటనతో చెన్నై బెంగళూరు జాతీయ రహదారిపై ట్రాఫిక్ జామ్ ఏర్పడంది.. ప్రమాదం జరిగిన ప్రాంతంలో ఉన్న సీసీ కెమెరా ఫుటేజ్ ను పరిశీలించిన పోలీసులు.. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## భారీగా పెరిగిన గులాబీ హవా

హైదరాబాద ఫిబ్రవరి 13( పున్నమి ప్రతినిధి)

తెలంగాణలోని 7 నగరపాలక సంస్థలు , 116 పురపాలికల్లో ఓట్ల లెక్కింపు కొనసాగుతోంది. 123 కేంద్రాల్లో లెక్కింపు చేపట్టగా..మొదట పోస్టల్ బ్యాలెట్లను లెక్కించారు. అనంతరం సాధారణ ఓట్ల లెక్కింపు ప్రక్రియ కొనసాగుతోంది. వెబ్‌కాస్టింగ్, 144 సెక్షన్ మధ్య పకడ్బందీగా ఏర్పాట్లు చేశారు. మధ్యాహ్నం కల్లా పురపాలికలు, సాయంత్రానికి కార్పొరేషన్ల ఫలితాలు వెలువడనున్నాయి. మేడ్చల్ జిల్లా అలియాబాద్ మున్సిపాలిటీలో హంగ్ ఏర్పడింది. ఇక్కడ మె?త్తం 20 వార్డులు ఉండగా.. ఏ పార్టీకి మెజార్టీ రాలేదు.

పున్నమి

# సఫిల్గుడాలోని శ్రీ దుర్గా జ్యోతిష్యాలయంలో ఘనంగా మహాశివరాత్రి వేడుకలు ఏర్పాట్లు

పున్నమి ప్రతినిధి, హైదరాబాద్ (సఫిల్గుడా), 13 ఫిబ్రవరి 2026 :

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఈనెల 15వ తేదీ (ఆదివారం) సఫిల్గుడాలోని శ్రీ దుర్గా జ్యోతిష్యాలయంలో విశేష ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు శ్రీ ముగు నాగరాజు శర్మ గారు ఒక ప్రకటనలో తెలిపారు. లోక కల్యాణార్థం మరియు భక్తుల క్షేమం కోరి మహాశివరాత్రి రోజు ఉదయం నుండే ప్రత్యేక పూజలు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. కార్యక్రమ వివరాలను వెల్లడిస్తూ... ఉదయం 6:00 గంటలకు పవిత్ర స్పటిక లింగానికి అభిషేకం, ఉదయం 7:30 గంటలకు రుద్రయాగం, ఉదయం 8:30 గంటలకు గోపూజ నిర్వహిస్తారు. అనంతరం ఉ దయం 9:00 గంటలకు అత్యంత వైభవంగా మహాలింగార్చన కార్యక్రమం జరుగుతుందని వివరించారు.

ఈ పూజా కార్యక్రమాల్లో పాల్గొనదలచిన భక్తులు రూ. 601/- రుసుము చెల్లించి పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. భక్తుల సౌకర్యార్థం 9866472571 లేదా 9441125475 నంబర్లకు గూగుల్ పే (ఋఖుఎ) ద్వారా రుసుము చెల్లించే వెసులుబాటు కల్పించినట్లు తెలిపారు. భక్తులందరూ ఈ పవిత్ర వేడుకల్లో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని, ఈ వేడుకలకు అందరూ ఆహ్వానితులే అని

ఈ సందర్భంగా తెలియచేశారు. ఇతర వివరాలు తెలుసుకోవడానికి పైన ఉన్న నంబర్లను సంప్రదించవచ్చు అని నిర్వాహకులు శ్రీ ముగు నాగరాజు శర్మ గారు తెలిపారు.



# అభివృద్ధికే పట్టం కట్టిన సిరిసిల్ల -- 39లో 27 వార్డుల్లో బీఆర్ఎస్ ఘన విజయం, మున్సిపల్ పీఠం సొంతం




రాజన్న సిరిసిల్ల జిల్లా పున్నమి ప్రతినిధి ఫిబ్రవరి

సిరిసిల్ల మున్సిపల్ ఎన్నికల్లో పట్టణ ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టారు. పదేళ్లుగా కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు మద్దతు తెలుపుతూ, కేటీఆర్ గారి నాయకత్వాన్ని ఆశీర్వదించారు.

మొత్తం 39 వార్డులకు గాను 27 వార్డుల్లో ఘన విజయం సాధించిన భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీకి మున్సిపల్ పీఠాన్ని సిరిసిల్ల పట్టణ ప్రజలు అందజేశారు.

ఈ ఫలితాలతో సిరిసిల్ల పట్టణంలో బీఆర్ఎస్ పార్టీకి స్పష్టమైన ఆధిక్యం లభించగా, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రజల విశ్వాసం మరింత బలపడిందని పార్టీ నాయకులు తెలిపారు. ప్రజల ఆశీస్సులతో మరింత వేగంగా పట్టణ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తామని వారు పేర్కొన్నారు.

# ఖమ్మం జిల్లాలో హస్తం జైత్రయాత్ర ఐదు మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ ఘన విజయం




ఖమ్మం ఫిబ్రవరి(పున్నమి జిల్లా ఇంచార్జి)

ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో జరిగిన మున్సిపాలిటీ, కార్పొరేషన్ ఎన్నికల లెక్కింపు శుక్రవారం నిర్వహించగా, ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ అఖండ విజయాన్ని నమోదు చేసింది. జిల్లాలోని సత్తుపల్లి, కల్లూరు, వైరా, మధిర, ఎదులాపురం మున్సిపాలిటీల్లో హస్తం పార్టీ స్పష్టమైన ఆధిక్యంతో గెలుపొందింది.

ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న జిల్లా మంత్రులు భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వర రావు పొంగులేటి శ్రీనివాస రెడ్డి సమన్వయంతో వ్యూహాత్మకంగా ముందుకు సాగారు. అవసరానుకూలంగా పొత్తులు కుదుర్చుకొని పార్టీ శక్తిని సమీకరించడంతో ప్రతి మున్సిపాలిటీలో కాంగ్రెస్ విజయపథంలో దూసుకెళ్లింది.

జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ జెండా ఎగురవేయడంతో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం వెల్లివిరిసింది. ఈ ఫలితాలు రాబోయే రాజకీయ పరిణామాలకు దిశానిర్దేశం చేసేలా ఉన్నాయని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి

# కేజీ రూ.కోటి: బంగారానికి మించి ఈ చెట్టు.. ఎందుకు?



హైద్రాబాద్ 13 ఫిబ్రవరి పున్నమి ప్రతినిధి

భూమిలోంచి తవ్వి తీసే బంగారమే ఖరీదనుకుంటే పొరపాటే! విలువలో బంగారాన్ని కూడా మించి పోయే ఒక చెట్టు ఉంది. అదే అగర్వుడ్. ఆగ్నేయాసియాలో పెరిగే అక్విలేరియా జాతి చెట్లలో అరుదుగా ఏర్పడే ఈ కలప ధర కేజీ అక్షరాలా రూ.కోటి. మొత్తం చెట్లలో కేవలం 2--7 శాతం చెట్లలో మాత్రమే, అది కూడా 10 నుంచి 30 ఏళ్ల తర్వాత ప్రత్యేక ఫంగస్ లేదా గాయం కారణంగా ఈ అద్భుతం జరుగుతుంది. అత్యంత నాణ్యమైన 'క్యారా' రకం అయితే గ్రాముకు రూ. 8.5 లక్షల వరకూ ధర పలుకుతోంది. తాజాగా షాంఘై వేలంలో 2 కేజీల క్యారా కలప రూ.154 కోట్లకు అమ్ముడవ్వడం సంచలనం. ఖరీదైన పెర్ఫ్యూమ్స్, ధూపం, ఆయుర్వేద వైద్యం, మతాచారాల్లో విస్తృత వినియోగమే దీనికి కారణం. మన దేశంలో అసోంలో లభించే ఈ చెట్లు డిమాండ్ పెరుగుతున్న కొద్దీ అరుదైపోతున్నాయి. ఎ స్. డీ. రాధా కృష్ణ..... ???(జర్నలిస్ట్)

# డబ్బు రాజకీయాలు గెలిచాయి -- త్వరలో ప్రజలు నిజాన్ని గుర్తిస్తారు

## మున్సిపల్ ఫలితాలపై ఖమ్మం జిల్లా బీజేపీ అధ్యక్షుడు నెల్లూరు కోటేశ్వరరావు స్పందన

ఖమ్మం ఫిబ్రవరి(పున్నమి జిల్లా ఇంచార్జి)

నేడు వెలువడిన మున్సిపాలిటీ ఎన్నికల ఫలితాల నేపథ్యంలో ఖమ్మం జిల్లా బీజేపీ అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు స్పందించారు. ఈసారి డబ్బు రాజకీయాలు గెలిచాయని ఆయన వ్యాఖ్యానించారు. ప్రజలు త్వరలోనే అసలు నిజాన్ని గుర్తిస్తారని పేర్కొన్నారు.

ఎన్నికల్లో కష్టపడి పనిచేసిన బీజేపీ కార్యకర్తలందరికీ, వారి కుటుంబ సభ్యులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఫలితాలు అనుకున్న విధంగా రాకపోయినా, ఇది ముగింపు కాదని స్పష్టం చేశారు.

భవిష్యత్తులో మరింత బలంగా, ప్రజల ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగుతామని ఆయన ధైర్యం వ్యక్తం చేశారు. పార్టీ శ్రేణులు నిరుత్సాహపడకుండా మరింత ఉత్సాహంతో పనిచేయాలని నెల్లూరు కోటేశ్వరరావు పిలుపునిచ్చారు.



# మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలిసిన మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య

భద్రాద్రి కొత్తగూడెం ఫిబ్రవరి(పున్నమి ప్రతి నిధి)

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం గండుగులపల్లిలోని మంత్రి నివాసానికి వెళ్లిన గుమ్మడి నరసయ్య, ఆయనతో కాసేపు ఆత్మీయంగా చర్చలు జరిపారు.



ఈ సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా రాజకీయ పరిణామాలతో పాటు పలు ప్రజా సమస్యలపై చర్చించినట్లు సమాచారం. నిరాడంబరతకు పేరొందిన గుమ్మడి నరసయ్య మంత్రి నివాసానికి రావడం స్థానిక రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

ఈ భేటీలో ఫోత్రు రంగారావు, పైడి వెంకటేశ్వరరావు, కె.వి. సత్యనారాయణ, కాసాని నాగప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లాలో మున్సిపల్ ఫలితాలు: కాంగ్రెస్ ఆధిక్యం

ఖమ్మం, ఫిబ్రవరి (పున్నమి జిల్లా ఇంచార్జి)

ఖమ్మం జిల్లాలో జరిగిన మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో పలు పట్టణాల్లో కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన ఆధిక్యాన్ని ప్రదర్శించింది. విడుదలైన గణాంకాల ప్రకారం ఐదు మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ పార్టీ మెజారిటీ స్థానాలను కైవసం చేసుకుంది.

ఎదులాపురం (32/32):

కాంగ్రెస్ -- 24, బీఆర్ఎస్ -- 2, ఇతరులు -- 6

వైరా (20/20):

కాంగ్రెస్ -- 12, బీఆర్ఎస్ -- 5, ఇతరులు -- 3

మధిర (22/22):

కాంగ్రెస్ -- 18, బీఆర్ఎస్ -- 1, ఇతరులు -- 3

కల్లూరు (20/20):

కాంగ్రెస్ -- 12, బీఆర్ఎస్ -- 7, ఇతరులు -- 1

సత్తుపల్లి (23/23):

కాంగ్రెస్ -- 17, బీఆర్ఎస్ -- 6

ఈ ఫలితాలతో జిల్లాలో కాంగ్రెస్ పార్టీ తన బలాన్ని మరింత బలోపేతం చేసుకున్నట్లు రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.



| ఖమ్మం | కాంగ్రెస్ | బీఆర్ఎస్ | భాజపా | ఇతరులు |
| --- | --- | --- | --- | --- |
| ఎదులాపురం (32/32) | 24 | 2 | - | 6 |
| వైరా (20/20) | 12 | 5 | - | 3 |
| మధిర (22/22) | 18 | 1 | - | 3 |
| కల్లూరు (20/20) | 12 | 7 | - | 1 |
| సత్తుపల్లి (23/23) | 17 | 6 | - | - |

ముఖ్యంగా ఎదులాపురం, మధిర వంటి ప్రాంతాల్లో కాంగ్రెస్ గణనీయమైన మెజారిటీ సాధించడం గమనార్హం.

ఇక బీఆర్ఎస్ పార్టీ కొన్ని పట్టణాల్లో పరిమిత స్థానాలకే పరిమితమైంది. ఇతరులు కూడా కొన్ని వార్డుల్లో విజయాలు నమోదు చేసుకున్నారు.

ఈ ఐదు మున్సిపాలిటీలో బీజేపీ ఖాతా తెరవక పోవడం ప్రజల ని విస్మయానికి గురి చేస్తుంది.

మొత్తం మీద ఖమ్మం జిల్లాలో మున్సిపల్ ఎన్నికల ఫలితాలు రాజకీయ వాతావరణాన్ని వేడెక్కించాయి..

# కరీంనగర్, నిజామాబాద్ ప్రజల తీర్పుతో బీజేపీకి బలమైన మద్దతు

## ఖమ్మం కార్పొరేషన్‌లో కూడా విజయం సాధిస్తాం: గల్లా సత్యనారాయణ



ఖమ్మం ఫిబ్రవరి(పున్నమి జిల్లా ఇంచార్జి)

భారతీయ జనతా పార్టీ (బీజేపీ) కి పట్టం కట్టిన కరీంనగర్, నిజామా బాద్ కార్పొరేషన్ ప్రజలకు పార్టీ తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు మరియు అభినందనలు తెలియజేస్తున్నట్లు బీజేపీ తెలంగాణ రాష్ట్ర నాయకులు, ఖమ్మం జిల్లా మాజీ అధ్యక్షులు గల్లా సత్య నారాయణ తెలిపారు.

కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్, నిజామా బాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ పట్ల కరీంనగర్, నిజామాబాద్ కార్పొరేషన్ ప్రజలు చూపిన ఆధారభిమనము వెల కట్టలేనిది అని అయన అన్నారు.

కరీంనగర్, నిజామా బాద్ కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీకి ప్రజలు ఇచ్చిన మద్దతు పార్టీపై వారి విశ్వాసానికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. అభివృద్ధి, పారదర్శక పాలన, ప్రజాసేవే లక్ష్యంగా బీజేపీ పనిచేస్తోందని, అందుకే ప్రజలు పార్టీకి విజయాన్ని అందించారని అన్నారు.

అలాగే రాబోయే ఖమ్మం కార్పొరేషన్ ఎన్నికల్లో కూడా బీజేపీ తన సత్తాను చాటుతుందని గల్లా సత్య నారాయణ ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా పార్టీ పని చేస్తుందని, ఖమ్మం నగర అభివృద్ధిలో బీజేపీ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.

ప్రజల ఆశీస్సులు, కార్యకర్తల కృషితో రాబోయే ఎన్నికల్లో బీజేపీ మరింత బలంగా ముందుకు వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.



: పున్నమిఫిబ్రవరి 13, 2026 -- నిర్మల్

జిల్లాలో మున్సిపల్ కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ముగిసినట్లు జిల్లా కలెక్టర్ అభిలాషా అభినవ్ తెలిపారు. కౌంటింగ్ విధుల్లో పాల్గొన్న సిబ్బంది క్రమశిక్షణతో, అంకితభావంతో పనిచేసి మొత్తం ప్రక్రియను సాఫీగా పూర్తి చేశారని కలెక్టర్ అభినందించారు. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో వ్యవహరించడం వలన కౌంటింగ్ విజయవంతమైందని వెల్లడించారు. ఈ సందర్భంగా కౌంటింగ్‌లో పాల్గొన్న సిబ్బంది, భద్రతా సిబ్బంది, సంబంధిత అధికారులందరికీ కలెక్టర్ ధన్యవాదాలు, శుభాకాంక్షలు తెలిపారు.

# రెడ్డిగూడెంలో కోళ్ల వ్యర్థాలతో చేపల పెంపకం

పున్నమి న్యూస్ ప్రతినిధి సెప్టెంబర్ ఎన్టీఆర్ జిల్లా మైలవరం రెడ్డిగూడెం మండలంలో చాపల చెరువులో వాసనకు భరించలేకపోతున్న ప్రజలు రైతులు

ఎన్టీఆర్ జిల్లా రెడ్డిగూడెం మండలంలో ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా కోళ్ల వ్యర్థాలతో చేపలు పెంచుతున్నారు. ఇరిగేషన్ డిపార్ట్మెంట్ కు సంబంధించినటువంటి అనుమతులు లేకుండా కోళ్ళ వ్యర్థాలతో చేపలు పెంచుతూ చెరువు నీటిని కాలుష్యం చేస్తున్న ఇరిగేషన్ శాఖ వారు కానీ, మత్స్యశాఖ వారు కానీ, ఆరోగ్య సిబ్బంది మరియు తదితర అధికారులు పట్టించుకోకపోవడం పలు అనుమానాలకు తావు తీస్తుందని గ్రామంలో కొందరు రైతులు చెప్పుకుంటున్నారు.

చాపల పెంపకానికి కోళ్ల వ్యర్థాలను ఉపయోగిస్తూ ఇటు జనం ఆరోగ్యం, అటు పర్యావరణానికి ముప్పు వాటిల్లే ప్రమాదం తీసుకొస్తున్నారు.

చెరువుల వద్ద కోళ్ల వ్యర్థాలు వేయడం వలన వైరస్ విస్తరించి పరిసరాల్లో ఉన్న వారు పలు వ్యాధుల బారిన పడే అవకాశం ఉంది. ఈ చెరువుల చుట్టుపక్కల ఉన్న వ్యవసాయ బోర్లలోనీ నీరు ఒక రకమైన వాసన వస్తున్నాయని పొలాల్లోకి వచ్చినప్పుడు మా బోరు నీరు మేము తాగలేకపోతున్నామని కొందరు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.


కోళ్ల వార్థాలను చెరువులోని చేపలకు ఆహారంగా వేయడాన్ని నిషేధిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. కానీ కోళ్ల వ్యర్థాలతో వ్యాపారం



బాగా పుంజుకుంది . కొన్నిచోట్ల 3, నాలుగు రోజులు పాటు నిల్వ ఉంచి ఆ వ్యర్థాలను తరలించే క్రమంలో వాయు కాలుష్యం వెదజల్లుతుంది. వ్యర్థాలు తరలించే వాహనాలు వెళ్లిన మార్గంల నుంచో వచ్చి వాటిపై కన్ను వేసి ఈ వ్యర్థాలతో వ్యాపారం మొదలుపెట్టేశారు.

రెడ్డిగూడెం మండలంలో లికొత్త రెడ్డిగూడెం, కుదప, రుద్రవరం, కునపరాజు పర్వ.





ఈరొజు సాయంత్రం ఎస్సి ఉద్యోగులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యల మిద మన ప్లాంట్ చిఫ్ ఇంజనిర గారు మరియు వివిధ అధికారులను కలవడానికి వచ్చిన ఫిబ్రవరి పున్నమి న్యూస్ ప్రతినిధి మైలవరం ఎన్టీఆర్ డిస్ట్రిక్ట్ విజిలెన్స్ మోనోటరింగ్ సభ్యులైన పచ్చిగోళ్ళ కీర్తి గారు ఈ సందర్భంగా మన మన ఎమ్ ఈ ఎఫ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఈశ్వరయ్య డి ఈ గారు ఆఫీసులో మేడం గారికి మన అసోసియేషన్ 2026 డైరీ మెమెంటో అందజేయడం జరిగింది ఈ సందర్భంగా మన వీజుఖీ ఉద్యోగులు ఇంజనీర్స్ మన అసోసియేషన్ ప్రెసిడెంట్ గారు రాము డిఈ గారు రాఘవ ఏడిఈ . మన అసోసియేషన్ మెంబర్స్ వి రమేష్ బాబు రీజినల్ వర్కింగ్ ప్రెసిడెంట్.. ఎస్ రత్న కిషోర్ గారు పబ్లిసిటీ సెక్రటరీ గారు తదితరులు పాల్గొన్నారు

# సర్కిల్ ఇన్స్పెక్టర్ ఫిరోజ్ ని సత్కరించిన వివిధ స్వచ్ఛంద సంస్థలు

కావలి 13 ఫిబ్రవరి (పున్నమి ప్రతినిధి)

కావలిలో చోరీ జరిగిన బంగారు నగలను రికవరీ చేసి బాధితులకు అందించిన సర్కిల్ ఇన్స్పెక్టర్ ఫీరోజ్ ని సత్కరించిన వివిధ స్వచ్ఛంద సంస్థలు స్వచ్ఛంద సంస్థల గౌరవ అధ్యక్షులు ౹ాఖ. బాష ఆధ్వర్యంలో ఇటీవల కావలి మనోహర్ రెడ్డి కళ్యాణ మండపం వీధి లో నివాసం ఉంటున్న ఒక పేద రియాజ్ కుటుంబం అత్యవసరముగ ఇతర ప్రాంతమునకు వెళ్లినప్పుడు దొంగలుతాళం పగులగొట్టి నవర్లు బంగారు నగలు అపహారించించడం జరిగింది.పై విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు జాగో సేవా సంస్థ అధ్యక్షులు ఎస్ కె. జమీర్ సహకారం కావలి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్ కె ఫిరోజ్ ని సంప్రదించి ఫిర్యాదు చేయడం జరిగింది.తదుపరి సర్కిల్ ఇన్స్పెక్టర్, పోలీస్ సిబ్బందిని అప్రమత్తం చేసి,అన్వేషించి ఆచూకి



తెలుసు కొని వారినుండి బంగారు నగలను స్వాదీనం చేసుకొని రియాజ్ కుటుంబనకు అప్పగించడం జరిగింది.ఈనేపథ్యంలో స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు, ప్రేమాభిమానులు ఎస్ కె. ఫీరోజ్ ని ఆత్మీయంగా కలుసుకొని దుస్సాలువ, గులాబీ మాలతో ఘనంగ సత్కరించి, ధన్యవాదములు, అభినందనలు తెలియచేయడం జరిగింది.పై కార్యక్రమం లో మీకోసం సేవా సంస్థ రాయపాటి దిలీప్ కుమార్, రత్నమ్మ ఫౌండేషన్ ఎంవీ ప్రసాద్ రావు, అపద్బాంధవ సేవా ట్రస్ట్ దామ మధుసూదన్ రావు, టైం టు హెల్ప్ ట్రస్ట్ నందిపాటి రమేష్ఎస్ కె.జమీర్ జాగో సంస్థ, గుడ్ మెన్ ట్రస్ట్ ఎస్.బ్రహ్మయ్య,సామాజిక సేవకులు విశ్రాంత ప్రధానోపాధ్యాయులు అజిత్ బాబు, మహబూబ్ బాషా,౹ా×జ, రమేష్, అధ్యక్షులు టైలర్స్ అసోసియేషన్, మజీద్ అధ్యక్షులు అబూ సులేమాన్, తదితరులు పాల్గొన్నారు.

# : భక్తుల సేవలో జనసేన- లక్ష నీటి బాటిళ్లను అందజేసిన క్రమశిక్షణ కమిటీ చైర్మన్ అజయ్

శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు తరలివచ్చే లక్షలాది మంది భక్తుల సౌకర్యార్థం జనసేన పార్టీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ అజయ్ భారీ విరాళంతో ముందుకొచ్చారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తుల దాహార్తిని తీర్చేందుకు ఆయన లక్ష (1,00,000) మంచినీటి బాటిళ్లను ఈ మంచినీటి బాటిళ్లను శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్కి అజయ్ విరాళంగా అందజేశారు.



దాతలసేవలుఅభినందనీయం-ఆలయచైర్మన్: ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్ మాట్లాడుతూ.. ఇంత భారీ స్థాయిలో భక్తుల కోసం మంచినీటి సౌకర్యం కల్పించిన అజయ్ ని, జనసేన నాయకులను మనస్ఫూర్తిగా అభినందించారు. బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రభుత్వం, దేవస్థానం అన్ని ఏర్పాట్లు చేస్తోందని, ఇలాంటి దాతల సహకారం మరింత స్ఫూర్తిదాయకమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ఆలయ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు. జనసేన పార్టీ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ సేవా కార్యక్రమాన్ని భక్తులు, స్థానికులు కొనియాడారు.

# ఆది దంపతుల గిరి ప్రదక్షిణకు నూతన శోభ-వర్చువల్‌గా ప్రారంభించిన పవన్ కళ్యాణ్



శ్రీకాళహస్తి పున్నమి టెంపుల్ న్యూస్, ఫిబ్రవరి 13: దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన శ్రీకాళహస్తి క్షేత్రంలో భక్తుల కల నెరవేరింది. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా, కైలాసగిరి చుట్టూ భక్తులు ప్రదక్షిణ చేసేందుకు వీలుగా సుమారు ?10 కోట్ల వ్యయంతో నిర్మించిన నూతన గిరి ప్రదక్షిణ రోడ్డును శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రిని పవన్ కళ్యాణ్ ని మర్యాదపూర్వకంగా కలసి అయన చేతుల మీదుగా వర్చువల్‌గా ప్రారంభింజేయడం జరిగినది. ఉప ముఖ్యమంత్రి అమరావతి నుండి వర్చువల్ విధానంలో శిలాఫలకాన్ని ఆవిష్కరించి భక్తులకు ఈ మార్గాన్ని అంకితం చేశారు. శ్రీకాళహస్తిలో ఏటా రెండుసార్లు జరిగే గిరి ప్రదక్షిణలో కొండచుట్టు లక్షలాది మంది భక్తులు పాల్గొంటారు. గతంలో ఉన్న ఇబ్బందులను తొలగిస్తూ, భక్తుల సౌకర్యార్థం ఈ 22 కిలోమీటర్ల మార్గాన్ని ఆధునీకరించారు. ఈ నూతన రోడ్డు వల్ల శివరాత్రి బ్రహ్మోత్సవాలకు తరలివచ్చే భక్తులకు గిరి ప్రదక్షిణ సులభతరం కానుంది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్, ఆంధ్రప్రదేశ్ హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ హరి ప్రసాద్, మాజీ చైర్మన్ కోలా ఆనంద్, మార్కెట్ కమిటి చైర్మన్ రంగినేని చెంచయ్య నాయడు, పాలక మండలి సభ్యులు, కూటమి నాయకులు, జనసేన శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

శ1:23 ౹ావీ, 2/13/2026ఠ ం91 99850 56935: జుఅస

# అపార ప్రజాస్పందన... ఆరోగ్య మహాయజ్ఞానికి శ్రీకారం... మెగా కంటి వైద్య శిబిరాన్ని ఘనంగా ప్రారంభించిన ముప్పిడి నాగేశ్వరరెడ్డి!

పున్నమి న్యూస్ ప్రతినిధి మైలవరం ఎన్టీఆర్ జిల్లా ఫిబ్రవరి

రెడ్డిగూడెంలో కంటి వైద్య సేవల కోసం ప్రజల వెల్లువ... శిబిర ప్రాంగణం కిటకిటలాడింది



రెడ్డిగూడెం గ్రామంలో శుక్రవారం ఉదయం సేవా వాతావరణం నెలకొంది. ఉచిత కంటి వైద్య శిబిరానికి 500 మందికి పైగా ప్రజలు తరలి రావడంతో ప్రాంగణం జనసంద్రంగా మారింది. మహిళలు, వృద్ధులు, ప్రజలు భారీ సంఖ్యలో హాజరై వైద్య సేవలు పొందేందుకు నమోదు చేసుకున్నారు.

ఈ మెగా శిబిరాన్ని వీచీ= ఫౌండేషన్ అధ్యక్షులు ముప్పిడి నాగేశ్వరరెడ్డి ఘనంగా ప్రారంభించారు. వేణుగోపాల్ రెడ్డి, బాబు, వెంకటేశ్వరరావు సుబ్బారెడ్డి, చందా, ప్రకాష్, లాజరు, అశోక్ రెడ్డి, రామిరెడ్డి, కరీముల్లా, శ్రీనివాసరెడ్డి, తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు

ఈ సందర్భంగా నాగేశ్వరరెడ్డి మాట్లాడుతూ,వీచీ= ఫౌండేషన్ ఆధ్వర్యంలో"విద్యా సేవలు, వైద్య సేవలు నిరంతరం కొనసాగుతాయి. ప్రజల ఆరోగ్యం, పిల్లల భవిష్యత్తు మా ప్రాధాన్యత" అని స్పష్టం చేశారు.

కంచి కామకోటి పీఠం ట్రస్ట్ ఆధ్వర్యంలో, శంకర కంటి ఆసుపత్రి వైద్య నిపుణుల సహకారంతో ఈ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని రెడ్డిగూడెం ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చామని ఆయన తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో నాణ్యమైన కంటి

బలాన్నిచ్చిందని, ఇటువంటి కార్యక్రమాలు మరిన్ని గ్రామాల్లో నిర్వహించేందుకు కృషి చేస్తామని నాగేశ్వరరెడ్డి తెలిపారు.

రాజకీయ నాయకుడిగానే కాకుండా సేవా దృక్పథంతో ముందుకు

సాగుతున్న నాయకత్వానికి ఈ శిబిరం

మరో నిదర్శనంగా నిలిచింది.

మెగా కంట్రీ వైద్య శిబిరం ఘనంగా ప్రారంభించిన రెడ్డిగూడెంలో ముప్పిడి నాగేశ్వర్ రెడ్డి

# శ్రీకాళహస్తిలో శివమణి సంగీత విన్యాసానికి మంత్రముగ్ధులైన భక్తులు



శ్రీకాళహస్తి పున్నమి టెంపుల్ న్యూస్, ఫిబ్రవరి 13: శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆధ్యాత్మిక సాగరంలో ఓలలాడించాయి. ప్రఖ్యాత డ్రమ్స్ వాయిద్య కళాకారుడు శివమణి తన అద్భుత ప్రదర్శనతో క్షేత్రాన్ని హోరెత్తించారు. శివతత్వాన్ని ప్రతిబింబించేలా ఆయన సాగించిన వాయిద్య విన్యాసాలు భక్తులను మంత్రముగ్ధులను చేశాయి. తనదైన శైలిలో డ్రమ్స్ వాయిస్తూ, సంగీతంతో శివనామ స్మరణను ప్రతిధ్వనింపజేసిన శివమణి ప్రదర్శన ఈ వేడుకలకే ప్రత్యేకంగా నిలిచింది. ప్రదర్శన అనంతరం శివమణిని తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి, బొజ్జల బృందమ్మ, బొజ్జల రిషితా రెడ్డి ఘనంగా సన్మానించారు. వారికి శ్రీకాళహస్తీశ్వర స్వామి, జ్ఞానప్రసూనాంబ అమ్మవార్ల జ్ఞాపికను అందజేసి, దుశ్శాలువతో కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.....శివమణి వంటి గొప్ప కళాకారులు శ్రీకాళహస్తి బ్రహ్మోత్సవాలలో పాల్గొనడం సంతోషకరమని, వారి సంగీతం భక్తులలో సరికొత్త ఉత్సాహాన్ని నింపిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో భాజపా నాయకులూ కోలా ఆనంద్ అలయాధికారులు, బోర్డు సభ్యులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

నెల్లూరు పున్నమి

# ఊరి బడిని కాపాడుదాం పోస్టర్ను తహసీల్దార్ చేతుల మీదుగా పోస్టర్ని ఆవిష్కరణ

మర్రిపాడు: పిబ్రవరి (పున్నమి ప్రతినిది)



ప్రభుత్వ పాఠశాలల మనుగడ కోసం యూటీఎఫ్ చేస్తున్న దశల వారీ కార్యక్రమాలలో భాగంగా మర్రిపాడు మండల శాఖ ఆధ్వర్యంలో మండల తహసీల్దార్ అనిల్ కుమార్ చేతుల మీదుగా ఊరి బడిని కాపాడుదాం పోస్టర్ ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా యూటీఎఫ్ ప్రధాన కార్యదర్శి కటారి సుధాకర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి యుటీఎఫ్ చేస్తున్న పోరాటానికి అందరూ సహకరించాలని అన్నారు. అనంతరం మర్రిపాడు ఉన్నత పాఠశాల, చిలకపాడు ఉన్నత పాఠశల, మర్రిపాడు క్లస్టర్ పరిధిలోని ప్రాథమిక పాఠశాలలు మరియు మర్రిపాడు ప్రధాన కూడళ్లలో ఊరి బడిని కాపాడుకుందాం పోస్టర్లను ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యుటీఎఫ్ సీనియర్ నాయకులు ఎన్.సుబ్బరాయుడు, జీ.వి.సుబ్బారెడ్డి, పీర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదాల నివారణకు కీలక అడుగు: మనుబోలు హైవేలో లైటింగ్ ఏర్పాటు"

ఎస్పీఎస్ఆర్ నెల్లూరు జిల్లా ఫిబ్రవరి (పున్నమి ప్రతినిధి)



మనుబోలు మండలంలో రోడ్డు భద్రతకు చర్యలు చేపట్టారు. ఎస్ఐ శివ రాకేష్ ఆధ్వర్యంలో మనుబోలు హైవే కూడలి వద్ద టోల్ ప్లాజా సిబ్బంది సహకారంతో ప్రమాదాలకు కారణమయ్యే ప్రతి కూడలి వద్ద ఎలక్ట్రికల్ లైటింగ్ ఏర్పాటు చేశారు. పై అధికారుల సూచనల మేరకు ఈ ఏర్పాట్లు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో టోల్ ప్లాజా అసిస్టెంట్ మేనేజర్ మునయ్య పాల్గొన్నారు. ప్రజలకు భద్రత కల్పించడమే లక్ష్యమని పేర్కొన్నారు.

# రాష్ట్రంలో రాజకీయ అవినీతి తాండవం సి.పి.ఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల




జయప్రతాప్ రెడ్డి నెల్లూరు బ్యూరో (ఫిబ్రవరి పున్నమి)

రాష్ట్రంలో ఆర్థిక అవినీతి కంటే రాజకీయ అవినీతి తాండవిస్తోంది అని ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య పేర్కొన్నారు. శుక్రవారం నెల్లూరులోని రామకోటయ్య భవన్లో విలేకరుల సమావేశంలో రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులపై ధ్వజమెత్తారు. రాష్ట్రంలో రాజకీయ అవినీతి అధికంగా ఉంది అనేందుకు ఉదాహరణ ఈరోజు మెడికల్ మాఫియా, ఫార్మా మాఫియా విచ్చలవిడిగా సాగుతోందని ఈశ్వరి ఆరోపించారు. మెడికల్ డ్రగ్స్ యంత్రాంగం సంవత్సరానికి సుమారు 1000 కోట్ల రూపాయలు లంచాల రూపంలో తీసుకుంటూ బోగస్ డ్రగ్స్ మాఫియాను పెంచి పోషిస్తుందని అన్నారు. రాష్ట్రంలో సుమారు 60 వేల మందుల దుకాణాలు కొనసాగుతున్నాయని అందులో బీఫార్మసీ డి ఫార్మసీ వంటి అర్హత కలిగిన వ్యక్తులు ఎంత మంది ఉన్నారో స్పష్టత లేదని ఒక వైపు 30 వేల మంది అర్హత కలిగి న వారు ఉండగా మరో 30 వేలమంది సర్టిఫికెట్లతో మందుల షాపులను నిర్వహిస్తున్నారని దీనిపైన డ్రగ్స్ కంట్రోల్ కార్యాలయం అధికారులకు ఎన్నిసార్లు విన్నవించిన వారు దానిని పట్టించుకోకపోవడం చూస్తుంటే దీని వెనుక ఎంత రాజకీయ అవినీతి ఉందో అర్థం అవుతుంది అన్నారు. ఎంతోమంది యువత బి ఫార్మసీ ఇన్ఫార్మసీ చదివి కూడా వారి జీవితాలు ప్రశ్నార్థకంగానే ఉన్నాయి తప్ప నిజమైన అర్హత కలిగిన వారికి లేకుండా అలహారులకు అధికారులు అండదండలతో షాపులు కొనసాగిస్తున్నారని వారి పైన చర్య తీసుకోవాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని ఈశ్వరయ్య డిమాండ్ చేశారు. అదేవిధంగా 10 సంవత్సరాల క్రితమే నిషేధించబడిన కొన్ని మందులకు పేర్లు అక్షరాలు మార్చి ఆ మందులను విచ్చలవిడిగా అమ్ముతూ ఉండడం అలాగే బ్రాండ్ కంపెనీలకు చెందిన మందులకు ఒకటి రెండు అక్షరాలు మార్చి వాటిని డూప్లికేట్ లుగా తయారుచేసి తక్కువ నాణ్యత పరిమాణాలతో ఉన్నటువంటి ఆ మందులను అత్యధిక ధరలతో అమ్ముతున్నందున ప్రజల ఆరోగ్య నికి తీవ్రమైన ముప్పు వాటిలో ప్రమాదం ఉందని అన్నారు కార్పొరేట్ వైద్య సేవలు సామాన్యులకు అందుబాటులో లేవని ఈరోజు ప్రభుత్వ 5 లక్షల రూపాయలతో ఎక్విప్మెంట్ కొనుగోలు చేసి సామాన్య ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రులలో ఆ సేవలు అందించగలిగితే ఈరోజు కార్పొరేట్ శక్తుల విచ్చలవిడి వైద్యం మాఫియాని అరికట్టవచ్చని కానీ ప్రభుత్వం వాటి మీద దృష్టి పెట్టకపోవడం ఎంతవరకు సమంజసం ఈశ్వరయ్య విమర్శించారు. ఈరోజు ప్రభుత్వం వేలాది కోట్ల రూపాయలతో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ఆలోచన చేస్తుందని అయితే అదే మొత్తంతో రాష్ట్రంలోని మెడికల్ కళాశాలలకు కేటాయిస్తే ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ద్వారా మెడికల్ వైద్యం పేద ప్రజలకు అందుబాటులోకి వస్తుందని ఆ ఆలోచన పక్కన పెట్టి ప్రభుత్వ మెడికల్ కళాశాలలను పిపిపి పేరుతో వైద్య కళాశాలలను ప్రైవేటుపరం చేయడంతో ప్రభుత్వ వైద్య సంస్థలను నిర్వీర్యం చేసే చర్యలను ఈ కూటమిపాలకులు చేస్తున్నారని ఆర్టికల్ 21 ప్రకారము ప్రజల ఆరోగ్య పరిరక్షణ బాధ్యత ప్రభుత్వానిదే అయితే ఈరోజు రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ప్రభుత్వ వైద్యు శాలలను మూసివేసి కార్పొరేట్ వైద్యశాలలకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని దీనివల్ల భవిష్యత్తులో పేదవారికి వైద్యం అందని ద్రాక్ష పండులా ఉంటుందని ఈశ్వరయ్య విమర్శించారు రాష్ట్రంలో ఎన్ని ప్రజా సమస్యలు ఉంటే అవి ఏవి పట్టని ఈ పాలక ప్రతిపక్ష నాయకులు కేవలం తిరుపతి లడ్డు విషయంపై వివాదాలు చేసుకుంటూ ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటూ సామాన్య ప్రజల సమస్యలను పట్టించుకోకపోవడం చాలా విడ్డూరంగా ఉందని ఇకనైనా ఈ ప్రభుత్వం ఈ విమర్శలను పక్కనపెట్టి ప్రజా సంక్షేమం ప్రజా సమస్యల పైన దృష్టి పెట్టాలని రానున్న అసెంబ్లీ సమావేశాలు బడ్జెట్ సమావేశాలలో ప్రజా సంక్షేమానికి అధిక శాతం నిధులు కేటాయించాలని లేనిపక్షంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రాష్ట్రంలోని మెడికల్ మాఫియా డ్రగ్స్ మాఫియా ఫార్మా మాఫియాలకు వ్యతిరేకంగా ఈనెల 14వ తేదీ జరిగే నిరసన కార్యక్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ దాని అనుబంధ సంఘాల సభ్యులు కార్యకర్తలు నాయకులు వివిధ పాల్గొని ఈ నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఈశ్వరయ్య పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు నెల్లూరు జిల్లా ఇన్చార్జ్ జంగాల అజయ్ కుమార్, సిపిఐ జిల్లా కార్యదర్శి అరిగెల సాయి, జిల్లా సహాయ కార్యదర్శి నందిపోగు రమణయ్య యామాల మధుకార్యవర్గ సభ్యులు మాల కొండయ్య, సిరాజ్, మున్నా, శాన్వాజ్, శంకర్ కిషోర్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్స్ ముద్దుబిడ్డ మోడీ



నల్లజర్ల మండలం పున్నమి ప్రతినిధి

నల్లజర్ల కార్పొరేట్లకు ఊడిగం చేయడానికే మోడీప్రభుత్వం ఉందని, కార్మికులను బానిసలను చేయడానికి మోడీ తెచ్చిన లేబర్ కోడ్లు తక్షణమే రద్దు చేయాలని సిఐటియు జిల్లా నాయకులు కొక్కిరిపాటి వెంకట్రావు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం దేశవ్యాప్త సమ్మెలో భాగంగా సిఐటియు ఆధ్వర్యంలో మండల కన్వీనర్ బొంగు వీరభద్రం అధ్యక్షతన స్థానిక మండల కార్యాలయాల ప్రాంగణంలో భారీ సభ నిర్వహించి తహసీల్దార్ కృష్ణారావుకు వినతిపత్రం అందజేశారు. అనంతరం ప్రధాన కూడలి వరకు ర్యాలీ నిర్వహించి మానవహారం చేపట్టారు.

ఈ సందర్భంగా వెంకట్రావు మాట్లాడుతూ మోడీ 2014 ఎన్నికల్లో చెప్పిన అచ్చేదిన్ కేవలం అంబానీ - ఆధానీలకు మాత్రమే తెచ్చాడని అన్నారు. కార్మికవర్గం సుదీర్ఘ పోరాటాల ద్వారా సాధించుకున్న 29 కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్లుగా కుదించి కార్మికుల గొంతు నులిమేసాడని అన్నారు. దేశభక్తుడినంటూ నిత్యం ప్రగల్భాలు పలికే మోడీ కార్పొరేట్స్ ముద్దుబిడ్డ అనేది ఈ 4 లేబర్ కోడ్లుతో స్పష్టమైందన్నారు. నేటి సమ్మె ప్రారంభం మాత్రమేనని అసలు సినిమా ముందుందని అన్నారు. లేబర్ కోడ్లు రద్దు చేయకపోతే రానున్నరోజుల్లో మోడీప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామని ఆయన హెచ్చరించారు.

ఆంధ్రప్రదేశ్ అంగన్వాడీ వర్కర్స్ ఑ హెల్పర్స్ యూనియన్ ఆంధ్రప్రదేశ్ ఆశ వర్కర్స్ యూనియన్ ఆంధ్రప్రదేశ్ వెలుగు వివోఏల యూనియన్ ఆంధ్రప్రదేశ్ మధ్యాహ్నం భోజనం కార్మికుల యూనియన్ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మరియు భవన నిర్మాణ కార్మిక సంఘం మండల నాయకులు ఐ.రామలక్ష్మి, జయమణి, సిహెచ్.కనకవయ్యారి, పాపాయమ్మ, మన్యం భాస్కరరావు, రాగోలు శ్రీనివాస్ లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎస్.శివకుమారి, క.మరియమ్మ, చంద్రకాంత ,లక్ష్మి, టి.శేషారావు, ఎన్.శేషారావు, ఝాన్సీ, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మద్యం కుంభకోణంలో కింగ్ పిన్ వెనుక ఉన్న కింగ్ ను కూడా బయట పెట్టాలి.

## -అసెంబ్లీలో మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు

ఎన్టీఆర్ జిల్లా, మైలవరం, ఫిబ్రవరి (పున్నమిప్రతినిధి )



మద్యం కుంభకోణంలో కింగ్‌పిన్ వెనుక ఉన్న అసలు నాయుకుడిని కూడా బయటపెట్టాలని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు అసెంబ్లీలో డిమాండ్ చేశారు. 2019--24 మధ్య అమలైన మద్యం పాలసీ వల్ల నాణ్యమైన బ్రాండ్లు అందుబాటులో లేకపోవడం, ధరలు పెరగడం వల్ల ప్రజలు ఇబ్బంది పడ్డారని తెలిపారు. లిక్కర్, బీరు కేసులపై కమిషన్లు వసూలు చేసి వ్యవస్థీకృత నేరంగా మార్చారని ఆరోపించారు. రూ.3500 కోట్ల కుంభకోణంపై సుప్రీంకోర్టు బెయిల్ నిరాకరించిన విషయాన్ని గుర్తుచేశారు. అక్రమ రవాణా కేసుల్లో సీజ్ చేసిన వాహనాలను కనీస జరిమానాతో విడుదల చేయాలని కోరారు. మంత్రి కొల్లు రవీంద్ర 26,846 వాహనాలు సీజ్ చేసి, కొన్నింటిని విడుదల చేసి, మరికొన్నింటిని వేలం వేసినట్లు వెల్లడించారు.

# మొగిలిచర్లకు ప్రత్యేక బస్సులు

కావలి, ఫిబ్రవరి 13( పున్నమి ప్రతినిధి)


మహాశివరాత్రి పర్వదిన జాగరణకు లింగసముద్రం, మొగిలిచర్ల దత్తాత్రేయక్షేత్రంకు వెళ్ళు భక్తుల సౌకర్యార్థం కావలి నుండి మొగిలిచర్ల కు ప్రత్యేక బస్సు సర్వీసులను ఏర్పాటుచేస్తున్నట్లు ఏపీయస్ ఆర్టీసీ ,కావలి డిపో మేనేజర్ డి ఆదినారాయణ పేర్కొన్నారు. ఆదివారం ఉదయం నుండి సోమవారం మద్యాహ్నాం వరకు బస్సులు నడుపుతామని ఆయన అన్నారు . కావలి నుండి లింగసముద్రం మీదుగా 10 బస్సులు , కొమ్మి మీదుగా 8 బస్సులు , సాయిపేట మీదుగా 7 బస్సులు మొత్తం 25 బస్సులను నడుపుతామని, రద్దీ పెరిగితే అదనంగా బస్సులు ఏర్పాటుచేస్తామని వివరించారు. అంతేకాక పెద్దపవని బస్టాండ్ , కలిగిరి , కొండాపురం , లింగసముద్రం , తాతాహోటల్ , మొగిలిచర్లలో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి, భక్తులు , ప్రయాణికుల సౌకర్యార్థం వాలంటీర్లను అందుబాటులో ఉంచుతామని చెప్పారు. స్త్రీశక్తి పథకం ఈ ప్రత్యేక సర్వీసులకు కూడా వర్తిస్తుందని, మహిళలు ఉచితంగా ప్రయాణించవచ్చని ఆయన వివరించారు. కావున మొగిలిచర్ల దత్తాత్రేయ క్షేత్రాన్ని సందర్శించే భక్తులు , అక్రమ వాహనాలలో కాకుండా ,ఆర్టీసీ బస్సులలోనే ప్రయానించి సురక్షితంగా, సౌకర్యవంతంగా గమ్యం చేరాలని కోరారు .

# ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో విస్తృత వాహన తనిఖీలు -- - రోడ్డు ప్రమాదాల నివారణకు కఠిన చర్యలు

ఇబ్రహీంపట్నం13.02.2026

ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు నిరంతర వాహన తనిఖీలు చేపడుతున్నామని ట్రాఫిక్ ఆర్ఐ శ్రీ కృష్ణ తెలిపారు. ముఖ్యంగా యువకులు మితిమీరిన వేగంతో వాహనాలు నడవడం వల్ల ప్రాణాపాయం కలుగుతున్నందున జాగ్రత్తగా డ్రైవింగ్ చేయాలని సూచించారు.





వాహనదారులు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్సు, హెల్మెట్, వాహన పత్రాలు వెంట తీసుకెళ్లాలని, లేనిపక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పోలీస్ కమిషనర్ శ్రీ ఎస్.వి. రాజశేఖర్ బాబు, ఐపీఎస్ గారు మరియు ట్రాఫిక్ డీసీపీ శ్రీమతి షేక్ షరీనా బేగం, ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు, ఏడీసీపీ శ్రీ గుణ్ణం రామకృష్ణ గారి పర్యవేక్షణలో ఈ వాహన తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా వాహనదారులకు అవగాహన కల్పించేందుకు ఈ చర్యలు చేపడుతున్నామని పోలీసులు పేర్కొన్నారు.

రోడ్లపై ప్రమాదకరంగా బైక్‌లతో విన్యాసాలు చేయడం, ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించడం వంటి ఘటనలు పెరుగుతున్న నేపథ్యంలో, యువతలో నియమ నిబంధనలు పాటించే అలవాటు పెంపొందించేందుకు కఠిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

క్రింది ఉల్లంఘనలు గుర్తించిన వెంటనే సంబంధిత వాహనాలపై ఈ-చలాన్లు జారీ చేస్తున్నట్లు తెలిపారు

- ట్రిపుల్ రైడింగ్
- హెల్మెట్ లేకుండా ప్రయాణం
- అతివేగంగా డ్రైవింగ్
- రోడ్డు మధ్యలో విన్యాసాలు చేయడం

రోడ్డు ప్రమాదాలను నివారించాలంటే ప్రతి ఒక్కరూ క్రమశిక్షణగా వాహనాలు నడపాలని ట్రాఫిక్ ఆర్ఐ కృష్ణ మరియు ఆర్ఎస్ఐ బి. లక్ష్మణరావు సూచించారు.

ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

Printed By: Sarvepalli Koteswara Rao, 27/1/919, Putta Street, Balaji Nagar, Nellore - 524 002, A.P. Edited, Printed, Published by S.Koteswara Rao, 27/1/919, Putta Street, Balaji Nagar, Nellore - 524 002. A.P. Published at 27/1/919, Putta Street, Balaji Nagar, Nellore - 524 002. A.P. Owned by S.Koteswara Rao, Printed at Vijaya Graphics, 27/1/919, Putta Street, Balaji Nagar, Nellore - 524 002. A.P. Editor : Sarvepalli Koteswara Rao.Tele Fax : 0861-2317930, Cell : 9440275034, e-mail : punnami.news@gmail.com